ANGRAU

**ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**పరిపాలన భవనం, లాం, గుంటూరు – 522 034**

**డా॥ టి. గోపి క్రిష్ణ** **తేది: 31-01-2019**

**పౌర సంబంధాల అధికారి i/c**

**పత్రికా సమాచారం**

ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం, గుంటూరు విశ్వవిద్యాలయ గౌరవ ఉపకులపతి డా॥ వల్లభనేని దామోదర నాయుడు గారు ఈ రోజు ఉదయం ఎ.పి.షిండే సమావేశ మందిరము, డి.పి.యస్. మార్గ్, జాతీయ వ్యవసాయ విజ్ఞాన భవన సముదాయం, పూస, న్యూఢిల్లీలో గత రెండు రోజులు (30.01.2019 & 31.01.2019)గా జరుగుతున్న జరిగిన వార్షిక వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సదస్సు మరియు భారత వ్యవసాయ పరిశోధనా మండలి సంస్థల సంచాలకులతో పరస్పర చర్చా కార్యక్రమంలో భాగంగా మాన్య కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖామాత్యులు శ్రీ రాదా మోహన్ సింగ్ గారి చేతుల మీదుగా భారత దేశంలో ఉన్నటువంటి 45 విశ్వవిద్యాలయాల నుండి ఉన్నత విద్య(యం.యస్సీ(ఎ.జి.))లో ప్రోత్సాహక వేతనాలు పొందుటకు 18-08-2018న జరిగిన అఖిల భారత వ్యవసాయ అర్హత పరీక్ష - ఉన్నత విద్య – 2018లో ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ విద్య (బి. యస్సీ (ఎ.జి.))లో ఉత్తీర్ణత సాదించిన అనంతరం 33 మంది విద్యార్థులు ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌లో ఉన్నత విద్య ప్రోత్సాహక వేతనాలు సాధించి దేశం నలుమూలల లోని వివిధ విశ్వవిద్యాలయాలలో ప్రవేశము పొందుటకు అర్హత సాదించి, ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఖ్యాతిని దేశంలోనే రెండవ స్థానం సాదించి ఉన్నత విద్యా యవనికపై 2000 సంవత్సరంలో మొదటి స్థానం సాదించిన తదుపరి యునమడింప చేసినందుకుగాను పురస్కారాన్ని వ్యవసాయ పీఠాదిపతి డా॥ జె. కృష్ణ ప్రసాద్‌జీతో కూడి అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐ.సి.ఎ.ఆర్) ముఖ్య సంచాలకులు డా॥ త్రిలోచన మహాపాత్ర, ఉప ముఖ్య సంచాలకులు (వ్యవసాయ విద్య) డా॥ నరేంద్ర సింగ్ రాథోర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భముగా గౌరవ ఉపకులపతి డా॥ వల్లభనేని దామోదర నాయుడు మాట్లాడుతూ, ఇది మా విశ్వవిద్యాలయ అధికారుల, వ్యవసాయ కళాశాలల అసోసియేట్ డీన్స్, బోధనా సిబ్బంది యొక్క అకుంటిత

దీక్షా దక్షితకు మరియు విద్యార్థుల మొక్కవోని కృషికి లభించిన చిరు సత్కారంగా భావిస్తూ ఈ సందర్భముగా వారందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, మనసావాచా కర్మణ ఇదే పట్టుదలతో ముందుకు సాగి ఇంతకు ముందు సాదించిన మొదటి స్థానాన్ని త్వరలోనే అందుకోవాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

**పౌర సంబంధాల అధికారి** i/c 31.01.2019


संस्थानों निदेशकों का